www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింద నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :318 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5 గురువారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹3

Volume : 13 | Issue : 318 | Rangareddy | Editor : Yela.Purushotham | 5 Thursday , February 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 10000 మంది విద్యార్థులతో వరల్డ్ క్యాన్సర్ రిబ్బన్ డే



**మీర్పేట్ డివిజన్ ఫిబ్రవరి 4 (నగరనిజం)** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లో తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో పదివేల మంది విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గతంలో ఇండోనేషియాలో 8 000 తో క్యాన్సర్ రిబ్బన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఇప్పుడు టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పదివేల మందికి విద్యార్థులు పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని వాళ్ళు world Book Of London లో పేరు నమోదు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్స్ సీఈవో కే కృష్ణయ్య, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సింహ గారు సి ఎఫ్ ఓ అల్వాల్ నారాయణ వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ డాక్టర్ ఇలియాజర్, మెడికల్ ఆంకాలజిస్ట్ రాకేష్ పిన్నింటి పాల్గొనడం జరిగినది టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడు తూ ఈ కళాశాల ప్రారంభించినప్పటి నుండి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగినది కానీ ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద లేకుండా అందరికీ వ్యాపిస్తున్న క్యాన్సర్ గురించి ముఖ్య ంగా ఏదైనా ఒక కార్యక్రమం చేయాలనిపించినప్పుడు బసవతారకం హాస్పిటల్ వాళ్ళు టీకేఆర్ కళాశాల యాజమాన్యం వరల్డ్ క్యాన్సర్ డే రోజు పింక్ రిబ్బన్ దాదాపు పదివేల పైచిలుకు విద్యార్థులతో పింకర్ రిబ్బన్ కార్యక్రమాన్ని చేసి వరల్డ్ రికార్డు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉంది కళాశాలలో ఎందుకు చేసామంటే విద్యార్థిని విద్యార్థులందరికీ ఒక అవేర్నెస్ కార్యక్రమంగా ఉంటుందని నిర్వహించడం జరిగినది. బసవతారకం హాస్పిటల్ సీఈఓ కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం తీగల కృష్ణారెడ్డి మా హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ గారిని కలవడం జరిగినది. వారి ఆదేశాలనుసారం టీకేఆర్ కళాశాలలో ఇంత పెద్ద కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది నేటి కాలంలో క్యాన్సర్ అనే మహమ్మారి చిన్న పెద్ద తేడా లేకుండా అందరిలో రావడం జరుగుతుంది ముఖ్యంగా మనం తినే ఆహారంలో గాని జన్యుపరంగా గాని ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వీటిని ముందుగానే మనం పసిగట్టి వాటి డాక్టర్ల సూచనలతో కొంత మట్టుకు దానిని అణిచివేయడం జరుగుతుంది కాబట్టి క్యాన్సర్ డే రోజు కళాశాలలో ఇంత పెద్ద కార్యక్రమాలు నిర్వహించిన తీగల కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు. గతంలో బసవతారకం హాస్పిటల్ లో టీకేఆర్ కళాశాలలో స్క్రీనింగ్ బస్సు ఏర్పాటు చేసి కొంతమందికి ఉచితంగా వైద్య సేవలు కూడా అందించడం జరిగినది రాబోయే కాలంలో బసవతారకం హాస్పిటల్ లో కూడా ప్రైవేట్ హాస్పిటల్స్ లో కాకుండా చాలా సేవలు పేదవారికి అందుబాటులో రావటం జరిగినది వీటన్నిటిని అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 నగర నిజం : వికారాబాద్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24/7 అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వికారాబాద్ డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# 16వ వార్డులో దూసుకుపోతున్న కమలం

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు.





**మెదక్ బ్యూరో: నగర నిజం:** తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డు అభ్యర్థి కంటాయపాలెం నవ్య శ్రీ ...కమలం పువ్వు గుర్తు. ప్రచారాన్ని వేగవంతం చేశారు ప్రచార రథంతో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు... 16వ వార్డు అభ్యర్థి నవ్య శ్రీ, జిల్లా నాయకులు మున్సిపల్ కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జమాల్పూర్ నర్సోజి జిల్లా నాయకులు పార్టీ విట్టల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మున్సిపల్ ఇన్చార్జిలో, గోవింద్ సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగంపేట సాయిబాబా గౌడ్, కొజ్జాపురం మధుసూదన్ గౌడ్, పోతరాజు శరత్, షాడ కోటేశ్వరరావు, గడ్డం రవీందర్ పేర్ల లక్ష్మణ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖండాయపాలెం వేణుగోపాల్, దివ్యశ్రీ పాల్గొన్నారు

# ప్రజాసేవే లక్ష్యంగా ప్రచారంలో దుచుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి కోనకళ్ళ సురేష్



**ఖమ్మం,(నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి 4,:**గడపగడప ప్రచారంలో భాగంగా ఏధులాపురం మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గౌ"శ్రీ కోన కళ్ళసురేష్ అను నేను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నాను కావున 22 వార్డు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి నా యొక్క ఈల గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ వార్డు వీధిలో ప్రజల్ని ఆప్యాయతగా పలకరిస్తూ నన్ను గెలిపించండి నేను గెలిస్తే ప్రజలందరికీ ఏ సమస్యలు ఉన్న అనునిత్యం అందుబాటులో ఉండి మీ కష్టాల్లో సుఖాల్లో పాలుపంచుకుంటా మన వార్డులో ఉన్నటువంటి అనేక సమస్యలు ఉదాహరణకు డ్రైనేజ్ వ్యవస్థ గాని మంచినీటి వ్యవస్థ గాని పారిశుద్ధ్య విషయంలో గాని ఎటువంటి సమస్యలు ఉన్న అన్నిటినీ పరిష్కరిస్తారు అంటూ అధిక సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ప్రచారంలో విజిల్ వేస్తూ తన గుర్తును ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు ప్రచారంలో సుదర్శన్ గుడిపల్లి సుదర్శన్, లింగాల రఘువీరారెడ్డి, తాళ్లూరి మురళి, యాదవ్, అల్లూరి సరిత విమల తదితరులు పాల్గొన్నారు

## పటాన్చెరు డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి** జిల్లా పటాన్చెరు అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ.. ప్రతి ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ, ఎంజీ రోడ్డు, నందన్ రతన్ ప్రైడ్ కాలనీలలో ఒక కోటి 21 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు. వరద నీటి తరలింపు డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, యుజిడీలు, పార్కులతోపాటు కమ్యూనిటీ హాళు ,, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తూప్రాన్ మున్సిపల్ 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మలావత్ హరీష్ చంద్ర నాయక్‌కు ఘన మద్దతు భారీ ర్యాలీ.



**మెదక్ బ్యూరో : నగర నిజం:** తూప్రాన్ మున్సిపల్ : నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మలావత్ హరీష్ చంద్ర నాయక్‌ను ప్రతిపాదించిన మాజీ ఎమ్మెల్యే తుమ్మకుంట నర్సారెడ్డి గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ చంద్ర నాయక్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికైన వెంటనే నాలుగో వార్డులోని కాలనీల సమస్యల న్నింటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లంబ రమేష్ (మాజీ సర్పంచ్), అంబాపురం వెంకటేష్ (సర్పంచ్), అగ్రహారం మరియు చర్లపల్లి నవీన్ గౌడ్ (ఇన్చార్జిలు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, రవి, సత్యనారాయణ, మల్లేశం సహా వందలాది మంది పార్టీ కార్యకర్తలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

- **బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సర్పంచ్ మునగపాటి నవీన్**




**మహేశ్వరం, ఫిబ్రవరి 03, (నగరనిజం) :** మహేశ్వరం గ్రామపంచాయతీ ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పేర్కొన్నారు. మహేశ్వరం గ్రామానికి చెందిన గోల్కొండ శ్రీశైలం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వచ్చిన చెక్కు 41, వేల రూపాయల చెక్కును బుధవారం నాడు తన చాంబర్ లో బాధితుడు గోల్కొండ శ్రీశైలం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ జోరుల రమేష్, ఆవులకాడి శ్రీశైలం, సున్నం క్రిష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రం విడుదల



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన బోధన మరియు సౌకర్యాలు కల్పిస్తున్నామని, త్వరలో కళాశాల నూతన భవనం ప్రారంభం ప్రారంభమవుతుందని, అక్కడ అన్ని సౌకర్యాలు ఉంటాయని, అదేవిధంగా అత్యున్నత అర్హతలు మరియు బోధనా అనుభవం గల ఆచార్యులచే బోధన నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో బి.ఏ., బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ మరియు ఫిజికల్ సైన్స్ సైన్సెస్ తో పాటు బీఎస్సీ డైరీ సైన్స్, బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్ మరియు బీకాం ఫైనాన్స్ కోర్సులు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావున ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతా విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి కళాశాలలో అడ్మిషన్ పొందాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివినట్లయితే ఎన్ఎస్ఎస్, కెరీర్ గైడెన్స్, డిగ్రీ అనంతరం ఉన్నత విద్య కోసం శిక్షణ, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ, డిజిటల్ క్లాస్ రూములు వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులందరూ కళాశాలలో అడ్మిషన్ పొందాలని సూచించారు.


## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

- **ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్**

**హైదరాబాద్, నగరనిజం:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి.“బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు“ అని ఆయన ఎద్దేవా చేశారు.

# గౌడ కుటుంబాల సంక్షేమమే ధ్యేయం

- **పంతంగి విఠలయ్య గౌడ్**
- **శంషాబాద్ (మం)లో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని విఠలయ్య గౌడ్ పిలుపు**
- **గొల్లపల్లి వద్ద కొండా గణేష్ గౌడ్ ఈతవనం వేదికగా నూతన కార్యవర్గం సమావేశం**
- **అధ్యక్షుడు విఠలయ్య గౌడ్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన కొండా గణేష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలం లోని గౌడ సామాజిక కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు పంతంగి విఠలయ్య గౌడ్ ప్రకటించారు. మరోవైపు శంషాబాద్ మండలంలో గౌడ సామాజిక వర్గానికి సంబంధించి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని విఠలయ్య గౌడ్ పాలకవర్గానికి పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధి గొల్లపల్లి లోని కొండా గణేష్ గౌడ్ ఈత వనం వేదికగా శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు పంతంగి విఠలయ్య గౌడ్ తో పాటు ఉపాధ్యక్షులు మందడి శివకుమార్ గౌడ్, కమ్మదానం దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్ (న్యాయవాది), కోశాధికారి నందిగామ రాజశేఖర్ గౌడ్ తదితర సభ్యులను సంఘం నూతన సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మరోవైపు శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శిగా ఎంపికైన కొండా గణేష్ గౌడ్ ను అధ్యక్షుడు పంతంగి విఠలయ్య గౌడ్ అభినందించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు విఠలయ్య గౌడ్..... శంషాబాద్ మండలంలో గౌడ సామాజిక కుటుంబాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యుల సహకారంతో శంషాబాద్ మండలంలో గౌడ సామాజిక కుటుంబాల సంక్షేమం కోసం పాటుపడతామని చెప్పారు. మరోవైపు శంషాబాద్ మండలంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని విఠలయ్య గౌడ్ పాలకవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ సభ్యులుగా చేర్పించాలని విఠలయ్య గౌడ్ పిలుపునిచ్చారు. సభ్యత నమోదు కోసం 200 రూపాయలు ఫీజుగా వసూలు చేయాలని విఠలయ్య గౌడ్ సూచించారు.శంషాబాద్ మండలం లోని అన్ని గ్రామాలలో సభ్యత్వం నమోదును పూర్తిచేసి కమిటీని బలోపేతం చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

### త్వరలోనే శంషాబాద్ మండల గౌడ సమ్మేళనం- విఠలయ్య గౌడ్

త్వరలోనే శంషాబాద్ మండల గౌడ సమ్మేళనం నిర్వహిస్తామని అధ్యక్షుడు పంతంగి విఠలయ్య గౌడ్ ప్రకటించారు. ఫిబ్రవరి చివరి నాటికి నిర్వహించ తలపెట్టిన శంషాబాద్ గౌడ సమ్మేళనం సభను విజయవంతం చేయడానికి సంఘంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### గణేష్ గౌడ్ కు విఠలయ్య గౌడ్ అభినందనలు

శంషాబాద్ పరిధిలోని గొల్లపల్లి వద్ద అద్భుత ఈతవనాన్ని అభివృద్ధి చేసిన శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్ ను అధ్యక్షుడు విఠలయ్య గౌడ్ ఎంతగానో అభినందించారు. కృషి పట్టుదలకు నిదర్శనంగా గొల్లపల్లి వద్ద ఈతవనం ను అభివృద్ధి చేశారని ఆయన గణేష్ గౌడ్ కృషిని అభినందించారు. గౌడ సామాజిక వర్గంలోని ప్రతి ఒక్కరూ గణేష్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవడం ద్వారా అభివృద్ధిని సాధించాలని విఠలయ్య గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మందడి శివకుమార్ గౌడ్, కమ్మదానం దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి కొండా గణేష్ గౌడ్, కోశాధికారి నందిగామ రాజశేఖర్ గౌడ్, గొల్లపల్లి టీఎఫ్ టీ లైసెన్సు దారులు కొండా భాస్కరరావు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి గౌడ సంఘం సభ్యులు కొండా సిద్దేశ్వర్ గౌడ్, బూనేటి కృష్ణ గౌడ్, బూనేటి వెంకటేష్ గౌడ్, అశోక్ గౌడ్, బూనేటి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ చీరలతో నితిన్ నబీన్‌కు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన బీజేపీ మహిళలు



- **శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఇందిరమ్మ చీరలతో మెరిసిన మహిళలు**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (నగరనిజం ప్రతినిధి):** బీజేపీ జాతీయ అధ్యక్షుడు హోదాలో తొలిసారి తెలంగాణ పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు బీజేపీ మహిళా కార్యకర్తలు ఇందిరమ్మ చీరలతో గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఇందిరమ్మ చీరలు ధరించి పెద్ద ఎత్తున శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న బీజేపీ మహిళా కార్యకర్తలు.... విమానాశ్రయంలో అందరి దృష్టిని ఆకర్షించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యాక నితిన్ నబీన్ బుధవారంనాడు తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పడానికి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలను శంషాబాద్ విమానాశ్రయానికి తరలించారు. అయితే నితిన్ నబీన్ కు స్వాగతం పలకడానికి వచ్చిన పలువురు మహిళలు.... ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను ధరించి నితిన్ నబీన్ కు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి తరలివచ్చారు. కొందరు కళాకారులు సైతం ఇందిరమ్మ చీరలను ధరించి స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే బీజేపీ జాతీయ అధ్యక్షుడికి ఆ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ చీరలతో స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరలు ధరించిన మహిళలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తో ఫోటోలు, సెల్ఫీలు దిగడానికి పోటీ పడ్డారు.



## 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాసాయిపేట మనెమ్మ అంజా గౌడ్ ఇంటింటా ప్రచారం.



**మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్: మున్సిపాల్ద:** మాసాయిపేట మున్సిపల్ 13వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మనెమ్మ అంజా గౌడ్ భారీ ఎత్తున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను కలిసి తమ సమస్యలను తెలుసుకున్నారు.

మీడియాతో మాట్లాడిన మాసాయిపేట మనెమ్మ అంజా గౌడ్ మాట్లాడుతూ, గెలిచిన వెంటనే కాలనీలోని విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగానే ఉంటూ ప్రజలు పిలిస్తే వెంటనే స్పందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎండి రఫీ, ఎండి రహీం, ఫక్రు, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ రెడ్డి, అంజి, ఎండి షబ్బీర్, ఉస్మాన్‌తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం వద్ద నితిన్ నబీన్‌కు అపూర్వ స్వాగతం

## జాతీయ అధ్యక్షుడు హోదాలో తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్





- **నితిన్ నబీన్ ను ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత వీరేందర్ గౌడ్**
- **విమానాశ్రయానికి భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులు**
- **ఓపెన్ టాప్ జీప్ పై నితిన్ నబీన్ ఊరేగింపు**
- **శంషాబాద్ విమానాశ్రయం నుండి నేరుగా మహబూబ్ నగర్ బయలుదేరిన నితిన్ నబీన్**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (నగరనిజం ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులై తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు పార్టీ శ్రేణులు అపూర్వ రీతులో స్వాగతం పలికారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్న నితిన్ నబీన్ కు శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నేత తూళ్ల వీరేందర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీధర్ యాదవ్ తదితర నేతలు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించగా.... ఆ పార్టీ రాష్ట్ర నేత వీరేందర్ గౌడ్ భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి భారీ చిత్రపటాన్ని నితిన్ నబీన్ కు బహుకరించారు.బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం నేత బాత్కు శ్రీధర్ యాదవ్ ప్రత్యేకించి రూపొందించిన ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నితిన్ నబీన్ కు ఘనంగా స్వాగతం పలికారు. మరోవైపు నితిన్ నబీన్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పడానికి రంగారెడ్డి జిల్లా పాటు రాష్ట్ర నలుమూలల నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.దీంతో శంషాబాద్ విమానాశ్రయం కార్యకర్తలతో సందడిగా మారిం ది. జైశ్రీరామ్.... నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి... నితిన్ నబీన్ నాయకత్వం వర్ధిల్లా లి.... రామచంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. నితిన్ నబీన్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పడానికి పార్టీ నేతలు కార్యకర్తలు పోటీపడ్డారు. దీంతో విమానాశ్ర యంలో తోపులాట చోటు చేసుకుంది. హైదరాబాద్ చేరుకు న్న నితిన్ నబీన్ ను ఓపెన్ టాప్ జీపులో ఊరేగించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం నుండి కొద్ది దూరం ఓపెన్ టాప్ జీపులో కార్యకర్తలకు అభివాదం చేస్తూ నితిన్ నబీన్.... విమానాశ్రయం నుండి నేరుగా రోడ్డు మార్గాన మహబూబ్నగర్ సభకు బయలుదేరి వెళ్లారు.

### బీజేపీ శ్రేణులను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించిన పోలీసులు, జీఎంఆర్ రక్షా సిబ్బంది

బీజేపీ జాతీయ అధ్యక్షుడు హోదాలో తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు ఘనంగా స్వాగతం పలకడానికి పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా తరలిరావడంతో శంషాబాద్ విమానాశ్రయం కిక్కిరిసిపోయింది. దీంతో విమానాశ్రయం వద్ద ఆ పార్టీ శ్రేణులు కార్యకర్తలను అదుపు చేయడానికి సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది, విమానాశ్రయం పోలీసులతో పాటు శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీఎంఆర్ రక్షా సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఎయిర్ పోర్ట్ ఇన్స్పెక్టర్ కనకయ్య, శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.



## రాష్ట్రంలో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి

- **ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన గద్దర్ కుమార్తె వెన్నెల**
- **రాష్ట్రంలో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని విజ్ఞప్తి**
- **ఆంధ్రా వర్సిటీ కల్చర్ బ్లాక్‌కు గద్దర్ పేరు పెట్టాలని కోరిక**
- **విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి!**

**హైదరాబాద్, నగరనిజం:**ప్రముఖ ప్రజా గాయకుడు, విప్లవ కవి గద్దర్ కుమార్తె వెన్నెల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఏపీలో గద్దర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, అలాగే ఆంధ్రా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ కల్చరల్ విభాగానికి ఆయన పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వెన్నెల... తెలుగు సాంస్కృతిక రంగానికి, ప్రజా ఉద్యమాలకు గద్దర్ చేసిన సేవలను గుర్తు చేశారు. తమ విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని వెన్నెల తెలిపారు. తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గద్దర్ సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని నమ్మకంతో ఉన్నట్లు చెప్పారు.

## మీ బిడ్డగా వస్తున్నా... ఆశీర్వదించండి

- **గెలిపిస్తే.. 7వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా**
- **ఒక్క ఛాన్స్ ఇస్తే.. సీతారాంపేట్ గ్రామ రూపురేఖలు మారుస్తా**
- **' హస్తం ' గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి**
- **సీతారాంపేట్ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 ( నగరనిజం ) :** మీ బిడ్డగా వస్తున్న ఆదరించి.. ఆశీర్వదిస్తే మీ సేవకుడిగా పనిచేస్తానని ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ 7వ వార్డు సీతారంపేట్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు సీతారాంపేట్ గ్రామంలో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 7వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 7వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మున్సిపాలిటీలో 7వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. ఆశీర్వదించి, గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. 7వ వార్డు ప్రజలంతా తనను ఆదరించాలన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేసి తనను 7వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు.


## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : సీఐ మధు




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 ( నగరనిజం ) :** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీఐ మధు అన్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఇందులో గెలుపొందిన విజేతలకు సీఐ మధు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం అన్నారు. ఆటల పోటీలు యువతలో స్నేహ,సంబంధాలను పెంపొంధిస్తాయని తెలిపారు. క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వంశీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేశ్, కార్యదర్శి గణేష్, నాయకులు మార సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డులో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన

- **బొడ్డు జోష్నా వేణు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పిలుపులిలి**



**మెదక్ బ్యూరో : నగర నిజం:** తూప్రాన్ మున్సిపల్: 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొడ్డు జోష్నా వేణును భారీ మెజార్టీతో గెలిపించాలని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 16వ వార్డులోని కేశవ్‌నగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ పదహారో వార్డు ఇంచార్జ్ బందేల నరేష్, నీలా ప్రవీణ్‌లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అభ్యర్థి బొడ్డు జోష్నా వేణు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 16వ వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, అవసరమైతే అర్ధరాత్రి పిలిచినా ప్రజల కోసం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 16వ వార్డులో సుమారు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తీగల శ్రీకాంత్, ఆర్ఎంపీ డాక్టర్ అప్సర్, బొడ్డు నాగభూషణం, బొల్లు నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రామచంద్రాపురం డివిజన్‌లో రూ.40.70 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- **పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి**




**నగర నిజం ఫిబ్రవరి 04** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్‌లో రూ.40 కోట్ల 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొన్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీలోని సోమేశ్వర ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రామచంద్రాపురంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, డివిజన్ అభివృద్ధి కోసం నూతన పనుల మంజూరు చేపట్టారు. అలాగే శ్రీనివాస్ నగర్‌లో గాంధీ బాలవిహార్ పార్క్ అభివృద్ధి, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నారు.ఇదే విధంగా హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రాయసముద్రం చెరువు సుందరీకరణ, చెరువులోకి మురికి నీరు మళ్లించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. రామచంద్రారెడ్డి నగర్‌లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, కాకతీయ నగర్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులతో థీమ్ పార్క్ నిర్మాణం, అలాగే అక్కడ సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు.ఈ అన్ని అభివృద్ధి పనులపై మొత్తం రూ.40.70 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయితే రామచంద్రాపురం డివిజన్ మరింత సుందరంగా మారడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు.



# మండల కేంద్రంలో వీధికుక్కల బెడద

- ప్రమాదాలు జరగకముందే వీధి కుక్కలను నివారించండి





**మహేశ్వరం ,ఫిబ్రవరి 03, (నగరనిజం) :** మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయాందోళనల కు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా రాకపోకలు సాగించే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంపులుగా తిరుగుతున్న కుక్కలు అకస్మాత్తుగా వాహనాలపై దూకడం, పాదచారులను వెంటాడడం వంటి ఘటనలతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయంతో రహదారి దాటలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రజలను కుక్కల బెడద నుంచి విముక్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అనుకోని ప్రమాదాలు జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధైర్యంతోనే క్యాన్సర్ ను జయించాలి

- కాలుష్యం, ఆహార కల్తీ పదార్థాలతో జాగ్రత్తగా ఉండాలి
- మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం,ఫిబ్రవరి 03, (నగరనిజం) :**జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు, ఇన్ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యాధులతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, కెమిస్ట్రీ అధ్యాపకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ భవిష్యత్ లో చిన్న,పెద్ద తేడా లేకుండా అత్యంత ప్రమాదకరంగా క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే. చికిత్స ద్వారా నయం చేయవచ్చన్నారు.క్యాన్సర్ బారిన పడ్డ ఎంతో మంది ప్రముఖులు సైతం ధైర్యంతో ఎదుర్కొని. ఇతర రోగులకు ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) నివేదిక ప్రకారం పర్యావరణ కాలుష్యం, ఆహార, జీవన శైలిలో మార్పుల వల్ల 37శాతం క్యాన్సర్ సంభవిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు. 5 క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరంగా మారాయని. క్రమం తప్పకుండా పరీక్షలు, వ్యాయమం చేయాలని సూచించారు.పొగాకు ఉత్పత్తులు, మద్యపానం, కల్తీ ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టు కు దారేది...?





- శంషాబాద్ విమానాశ్రయం వద్ద ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్న వీఐపీలు
- వీఐపీల రాకతో రోడ్డులో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకొని విలవిలలాడుతున్న ప్రయాణికులు
- వందలాదిగా తరలివస్తున్న కార్యకర్తలు....చేతులకు పని చెబుతున్న జేబు దొంగలు
- ట్రాఫిక్ ను నియంత్రించలేక ట్రాఫిక్ పోలీసుల అవస్థలు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (నగరనిజం ప్రతినిధి):** ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది అంటే ఇదే కాబోలు.... శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే వీవీఐపీ ల తో ప్రయాణికులు విలవిలలాడుతున్నారు. వీఐపీ ల రాక.... భారీ ఊరేగింపులతో విమానాశ్రయం రోడ్డులో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండడంతో సకాలంలో విమానాశ్రయానికి చేరుకోలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఊరేగింపు సందర్భాల్లో వీఐపీలు, వీవీఐపీల రాకపోకలను బేగంపేట విమానాశ్రయానికి మార్చాలని ప్రయాణికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దక్షిణ ఆసియాలోకెల్లా అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు గా రూపుదిద్దుతుంది. బేగంపేట విమానాశ్రయాన్ని శంషాబాద్ కు మార్చాక గడిచిన 15 ఏళ్లలో విమాన ప్రయాణికుల సంఖ్య మూడింతలు, నాలుగింతలు పెరిగింది. ప్రస్తుతం ఏటా 25 నుండి 30 మిలియన్ ప్రయాణికులు శంషాబాద్ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయం రోడ్డు నిరంతరం ట్రాఫిక్ తో కిటకిటలాడుతుంది. శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణికుల సంఖ్య విపరీతం కావడంతో విమానాశ్రయం రోడ్లను విస్తరిస్తున్నారు. అయితే ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ శంషాబాద్ విమానాశ్రయానికి తరచూ రాకపోకలు సాగించే వీఐపీలు, వీవీఐపీల పర్యటనలు ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర రాజధానికి వచ్చే వీఐపీలు, వీవీఐపీలు శంషాబాద్ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగిస్తుంటారు. అయితే వీఐపీ లకు స్వాగతం పలకడానికి వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు వందలాది సంఖ్యలో కార్యకర్తలను విమానాశ్రయానికి తరలించడం పరిపాటిగా మారింది. తమ అభిమానం నేతలకు స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కార్యకర్తలను విమానాశ్రయానికి తరలిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వందలాది వాహనాల్లో కార్యకర్తలు విమానాశ్రయానికి తరలి వస్తున్న సమయంలో విమానాశ్రయం తో పాటు విమానాశ్రయానికి వచ్చే దారులన్నీ ట్రాఫిక్ తో రద్దీగా మారుతున్నాయి.దీంతో విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకులు నరకాన్ని చవిచూడక తప్పడం లేదు.ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకునే సమయం లో ట్రాఫిక్ లో చిక్కుకోవడం ద్వారా సకాలం లో విమానాశ్రయానికి చేరుకోలేక ఫ్లైట్ మిస్ అవుతున్న సందర్భాలు లేక పోలేదు.

## ట్రాఫిక్ పోలీసుల తిప్పలు

వీఐపీలు, వీవీఐపీలు శంషాబాద్ ఎయిర్ పోర్టు కు రాకపోకలు సాగించే సమయంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎయిర్ పోర్టు కు రావడం ట్రాఫిక్ పోలీసుల తో పాటు రక్షా సిబ్బంది తలకు మించిన భారంగా మారుతోంది.అభిమాన నేతలకు స్వాగతం పలకడానికి వందలాది వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు ఎయిర్ పోర్టు కు తరలి వస్తున్న సందర్భాల్లో ఎయిర్ పోర్ట్ రోడ్లన్నీ ట్రాఫిక్ తో రద్దీగా మారుతుంటాయి.ఈ సమయంలో ట్రాఫిక్ ను నియంత్రించడం అన్నది ట్రాఫిక్ పోలీసులకు కత్తి మీద సాములా తయారయ్యింది.

## జేబు దొంగల చేతివాటం

జాతీయ స్థాయి రాజకీయ నాయకులకు స్వాగతం పలకడానికి వందలాది సంఖ్యలో కార్యకర్తలు విమానాశ్రయానికి తరలి వస్తున్న సమయంలో జేబు దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు.కార్యకర్తల ముసుగులో విమానాశ్రయానికి వస్తున్న కొందరు జేబు దొంగలు.... సందట్లో సడేమియాలాగా తమ చేతులకు పని చెబుతున్నారు.ఇలా చాలా సందర్భాల్లో జేబు దొంగలు రాజకీయ నాయకుల జేబులకు చిల్లులు పెట్టిన సందర్భాలు లేక పోలేదు.

## వీఐపీల పర్యటనలను బేగంపేటకు మార్చాలి

## ట్రాఫిక్ రద్దీని,విమాన

ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీఐపీలు,రాజకీయ ప్రముఖుల పర్యటనలను బేగంపేట విమానాశ్రయానికి మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.అభిమాన నేతలకు స్వాగతం పలకడానికి వందలాది సంఖ్యలో కార్యకర్తలు తరలి వస్తున్న సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి తాము సకాలం లో ఎయిర్ పోర్టు కు చేరుకోలేక పోతున్నామని పలువురు ప్రయాణీకులు వాపోతున్నారు.





# రక్షిత కౌలు రైతులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

- ఫ్యూచర్ సిటీకి తీసుకోవాలన్న ప్రతిపాదన విరమించుకోవాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- పట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట కౌలు రైతుల ధర్నా



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 ( నగరనిజం ) :** రక్షిత కౌలు రైతులకు ప్రభుత్వమే అన్ని విధాలా న్యాయం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పి.యాదయ్య అన్నారు. యాచారం మండలం పరిధిలోని నందివన పర్తి ఓంకారేశ్వర ఆలయ సంబంధిత 1400 ఎకరాల భూమిని ప్రభుత్వం ఫ్యూచర్ సిటీకి తీసుకోవద్దని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. కౌలు రైతులకు పట్టాలు ఇవ్వాలని, భూములను ఫ్యూచర్ సిటీకి తీసుకోవద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పి.యాదయ్య మాట్లాడు తూ... తరతరాలుగా సాగు చేసుకొని జీవనం గడుపుతున్న వందలాది రైతుల కుటుంబాల పొట్ట కొట్టద్దని హెచ్చరించారు. ఫ్యూచర్ సిటీకి భూములు తీసుకోవాలన్న ప్రతిపాదన వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 4 గ్రామాల రక్షిత కౌలు రైతులకు 1400 ఎకరాల భూములు పట్టాలు చేయాలని కోరారు. తహశీల్దార్ వెంటనే భూములను తనిఖీ చేసి రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలన్నారు. రైతులకు విద్యుత్ మంజూరు చేయాలని కోరారు. పెట్టుబడి పంటలు వేశారని, వెంటనే యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రక్షిత కౌలు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, అల్లంపల్లి నర్సింహ, సింగారం సర్పంచ్ కృష్ణ, కౌలు రైతుల పట్టాల సాధన కమిటీ సభ్యులు రాములు, కురుమిద్ద సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి, వార్డు సభ్యులు మడ్డి సురేష్, జంగయ్య, శ్రీశైలం, గణేష్, సంజీవ, యాదయ్య, నర్సింహ, ముత్యాలు, రాములమ్మ, చంద్రకళ, సువర్ణ, మంజుల, అచ్చమ్మ, బాలమ్మ, హంసమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో భక్తరామదాసు ప్రెస్ క్లబ్

# నూతన బ్రోచర్ ఆవిష్కరణ




**ఖమ్మం: (నగర నిజం ప్రతినిధి) జనవరి 4,** నేలకొండపల్లి మండల కేంద్రంలో భక్తరామదాసు ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్‌ను తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవకు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రెస్ క్లబ్ కీలకమైన వంతెనగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజాస్వామ్యంలో మీడియాకు ఉన్న బాధ్యత ఎంతో ముఖ్యమని, నిజానిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల పాత్ర సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భక్తరామదాసు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఏకతాటిపై నిలిచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లుట్ల సైదులు, కార్యదర్శి దుద్దెల సంజయ్, ఉపాధ్యక్షులు పంబ సూర్య, సహాయ కార్యదర్శి సిహెచ్ ముక్కంటి, కోశాధికారి టి.వీరభద్రం పాల్గొన్నారు. అలాగే ప్రెస్ క్లబ్ సభ్యులు కుక్కల ఆదాం, అవిటి మధు,పంబ రవి, యలమంచిరావు, విజయ్ దళపతి,, పంబ శ్రీనివాసరావు, జి రామచంద్రరావు ,షేక్ సయ్యద్ ఖాసిం,గంజి బ్రహ్మం, వాసం రాజేంద్రప్రసాద్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE